





ఇందులో వినబడే గొంతులు

పిన్ని; లత; శేఖర్; డాక్టర్; అంజిగాడు

* • *

పిన్ని: అదేమిటే లతా! యేదో ఆలోచిస్తున్నట్లున్నావే!

లత: (కంగారుగా) యేంలే దత్తయ్యా...

పిన్ని: యేమీ లేకపోతే యెందుకే అంత ఆలోచన? నాకు చెప్పకుండా యేదో దాస్తున్నావు. నాకు చెప్పకూడని రహస్యమా యేమిటి?

లత: నీకు చెప్పకూడం దేముంటుంది...రహస్యమేం కాదు. "వచ్చే శుక్రవారం నాడు చిట్టి చెల్లాయికి అన్నప్రాశన చేసి... పేరు పెడతారని" తమ్ముడు ఉత్తరం వ్రాశాడు. అందుకని... ఆ నాటికి...

పిన్ని: ఈ భాగ్యానికేనా పెద్దగా ఆలోచిస్తున్నావ్...ఆ నాటికి చక్కని నెక్లెస్ ఒకటి కొని పంపితే సరి....

లత: కా దత్తయ్యా...ఆ నాటికి నేనే వెళ్ళి ఆ ఇవ్వ దల్చుకొన్న దేమిటో ఇచ్చొద్దామని. ముగ్గురు తమ్ముళ్ళ తర్వాత మళ్ళా ఈ చెల్లాయి పుట్టింది. పెద్ద దాన్ని... నేను వెళ్ళక పోతే అమ్మకు కోపం వస్తుంది.

పిన్ని: మీ అమ్మ యే మనుకుంటుందో గాని, నువ్వు వెడితే మీనాన్నకు తప్పకుండా కోపం వస్తుంది. అంత మతిలేని వాళ్లేం మీ వాళ్ళు. ఇంతో పరిస్థితి తెలిసి కూడా యేమిటే ఆ మాటలు.

లత: ఐతే ఒక పని చెయ్య రాదూ!... అసలు నే నిక్కడ ఉన్నందు వల లాభం యేముంది... నేనా బలహీనురాల్ని...వారా రోగిష్ఠి... అతనికి దూరంగా ఉండటం మంచిదని డాక్టరు కూడా చెప్పేరు. కనుక "లత వసున్నందువల ప్రమాదం లేదు" అని మా నాన్నకు ఒక ఉతరం ముక్క వ్రాస్తే వారికే కోపం రాదుగా...

పిన్ని: (వెటకారంగా) అలాగా!... అలా ఉత్తరమంటూ వ్రాయటం వస్తే ఉన్న సంగతంతా తు.చ. తప్పకుండా నిజమే వ్రాసేను. మాయ ఉత్తరాలతో మీ నాన్నను మోస పుచ్చుతావేం?

లత: నువ్వు ఉతరం రాయగూ పోతరం రాయదూ గాని ఊరుకో అమ్మా. ఐనా... పిచ్చిగాక పోతే... నేను నిన్ను అడగట మేమిటి... పోయి అతన్నే అడుగుతా... మధ్య నీ పెత్తన మేమిటి?

పిన్ని: అలా! ఒక్క మాట... చూడమ్మా... వెళ్ళ మంటారు సిదా అని అలా అడక్కూడదమ్మా... పెద్ద ముండను చెబుతున్నాను... విను... శేఖరుకు చాలా ప్రమాదంగా ఉంది. నా మాట విని ఆగిపో...

లత: అంతా పిచ్చి గాని నేనుండి అతని ప్రాణాలు కాపాడతానా—యెవరి కెంత ప్రాప్తో అంతే... సరే ఐతే... వారినీ అడగనూ... నా దార్ని నేను పోతాను.

పిన్ని: ఆరి భగవంతుడా... ఇంత మొండిదాన్నెలా పుట్టించావురా తండ్రీ!

.......................

శేఖర్: (నీరసంగా) పిన్నీ...!

పిన్ని: నిద్ర పట్టించుకో బాబూ! చాలా పొద్దు పోయింది. పడుకో...

శేఖర్: నిజం చెప్పావు పిన్నీ... నా జీవితంలో చాలాభాగం పొద్దు పోయింది. ఈ కొంచెం సేపైనా నీతో హాయిగా మాటాడనీ (దగ్గు తెర.) ఈ విశాల ప్రకృతిని అవలోకించనీ. లత వా ళ్ళింటికి వెడతా నంటోందా పిన్నీ... వెడతానంటే పంపు. ఈ రోగిష్ఠి దగ్గర అది అట్టే కాలం ఉండలేదు. అసలే బలహీనత కూడాను.

పిన్ని: చాలే గాని ఊరుకో! ఏ వెధవ రోగమైనా వింటే పిచ్చి పోతారు. నీ పిచ్చి నీ లోలో పడి అది నూరింతల యేం వెడతా నంటుందిరా.

శేఖర్: డాక్టరేం చెప్పారు దానికి తెలుసా!

పిన్ని: చెప్పట మెందుకు... కనపట్టంలా...ఇంట్లో పుట్టింటి మాట యెత్తితే కడుపు చెరువయ్యేటట్లు ఏడుస్తోంది. ప్రొద్దు పోయింది పడుకో బాబూ.

..................

శేఖర్: అబ్బ! యెందు కింత కటిక చీకటి అలుముకున్నది. నా హృదయంలో యెంతో చీకటిని దాచుకొన్నా... ఇంకా చాలా చీకటి విశ్వయంగా, నిబ్బరంగా...అహో యెంత గంభీరంగా ఉంది. పిన్నీ... ఆ లాంతరు పెద్ద చేసి అవతల పెట్టు.

పిన్ని: నువ్వు నిద్రపో బాబూ!

శేఖర్: (దగు తెర) అదిగో...దూరాన...అదిగో చీకటి తెరమీద నా లత కాటుక కళ్ళలో కన్నీటి బిందువులు ప్రకాశిస్తున్నై. పిన్నీ! లత యెప్పుడూ మనింట్లో విలాసంగా ఉంటుందని మీ రనుకొన్నారు గదూ! కాని ఇప్పుడు చూశావా?

పిన్ని: ఔను బాబూ! నేను పొరపడ్డాను. విచారణ వ్యక్తిని పరీక్షిస్తుంది. నిద్ర పట్టించుకో శేఖర్. అనవసరంగా మేల్కొంటే అలిసి పోతావ్.

శేఖర్: నన్ను కొంచం ఆలోచించనీ పిన్నీ... నన్ను మాట్లాడనీ... నాకు కోపం రానీకు.

పిన్ని: సరే కాని...

శేఖర్: ఒకప్పుడు లత హృదయాన్ని గుండె [illegible] అయిందని అనుకొన్నాను. ఓర్పుతో బాధతో...చావు బ్రతుకుల పిచ్చివాణ్ణి చూసి ఊరుకోలేవాణ్ణి. కాని...పిన్నీ.

పిన్ని: ఊరుకోరా నాయనా!

శేఖర్: మన హృదయాలు మట్టి బెడ్డలు పిన్నీ... క్రిందబడి చితికితే వాటిని అతకలేం. మనసు చెదిరితే కుదురుకోటం కష్టం. తన మనస్సు తా నెరుగనిది లత. ఒక రోజున... హృదయాన్ని చలింప జేస్తే...

పిన్ని: ఔను బాబూ! నాకు తెలుసు.

శేఖర్: అందుకనే దాని అవిధేయతను నేను పట్టించు కోవడంలేదు.

పిన్ని: (నిట్టూర్చి) నేను చూడలేదనుకొంటున్నావా శేఖర్— జడివాన కురుస్తున్నా, పడక గదికి పోకుండా తేమగా ఉన్న ఆ వరాండాలోనే పచార్లు చేస్తూ యెన్ని రాత్రిళ్ళు గడిపేవో నాకు తెలుసు బాబూ! నీ మనసు లోని బాధ నాకు తెలుసు నాయనా! ఆ చిలిపిపిల్లను గురించి పదేపదే ఆలోచించి నీ మనస్సు పాడు చేసుకోకు. యెందు కలా తప్పుకు తప్పుకు బాధ పడతావు....

శేఖర్: కాదు పిన్నీ! నా హృదయాంతరాళంలో లతకు ఉన్నత పీఠం ఇచ్చి— గౌరవిస్తున్నాను. దాన్నొక దేవతా మూర్తిగా భావించాను.

పిన్ని: ఊరుకో శేఖర్ విచారించి యేం లాభం... నిద్రపో బాబూ!

శేఖర్ (దగ్గు తెర)—

.......................

శేఖర్: నాకు తెలుసు. లతవల్ల నాకు సుఖం లేదని మీ రనుకొంటున్నారు. అందుకనె మీ కందరికీ దానిమీద అంత కోపం. పిన్నీ...

పిన్ని: ఏం బాబూ!

శేఖర్: సుఖం ఆ తారక ల్లాంటిది. నక్షత్రాలు చీకటి నంతటినీ కప్పి పుచ్చడం లేదు. వాటి మధ్యలో ఇంకా ఖాళీ ఉండిపోయింది. జీవితంలో మనం పొరపాట్లు చేస్తూ ఉంటాం. ఇతరుల్ని అపార్థం చేసుకొంటాం. ఇంకా నిజ ప్రకాశంలో చీకటి మచ్చ లుంటూనే ఉంటై. పిన్నీ...! లత... పాపం! చిన్న పిల్ల! ఇంకా ప్రపంచా న్నర్థం చేసుకోలేనిది. ఒకవేళ నేను కాస్తా...

పిన్ని: వాళ్ళే ఏమిటా మాటలు— అది చిన్నది కావచ్చుండే. నా జీవిత ప్రతిమ అదృశ్యమైనప్పుడు నేను చిన్న దాన్నే. వారు నా బాహ్య చక్షువులకు కనపడకుండా పోయి నా మనోనేత్రాలకు కట్టిన ట్లుంటారు. వారిని నా హృదయంలో శాశ్వతంగా దాచుకొన్నాను.

శేఖర్: పిన్నీ...లత ఇప్పుడే మేలుకొంటూంది... కాని నేను నిద్ర...

పిన్ని: ఊరుకోరా బాబూ... దాని హృదయం అప్రైకంలో నుండి జాగృతికి వస్తే అంతే చాలు.

(నేపథ్యంలో స్త్రీ కంఠం)

ఓ...హో...హో

నా హృదయమా

ఓ హృదయమా!.................

శేఖర్: నీకు వినబడుతుందా పిన్నీ...యెక్కడో దూరాన... హృదయాన్ని మేల్కొలుపుతూ పాడుతున్నారు. అహా యెంత చక్కగా ఉంది.

(మరల నే పథ్యంలో పాట ప్రారంభం)

ఓహోహో

నా హృదయమా!
ఓ హృదయమా!
కంపరమేల్కొలనే
హృదయమా!
కుదురు లేదేటనే
హృదయమా! "ఓ—ఓహో"
మనో నాథుడు
తనకు తానె
మనో ద్వారము
దరికి జేరగ
లేపనైనా లేప లేదేమే
పలుక నైనా పలుక లేదేమే! "ఓ"
వెడలి పోయెడి
తరుణ మందు
పాద రవమును
వినిన యంతనె
అదిరి లేచి
బెదరి చూచెద వేలనే "ఓ"
కటిక చీకటి
ఆవరించెను
నిద్ర లేచిన
లాభ మేమిటె
వెర్రి చూపులు
చూచె దేలనే
హృదయమా!
ఓ హృదయమా!!
నా హృదయమా!!!

(పాట పూర్తికాగానే ఠంగ్ ఠంగ్ మని పది గంటలు వినబడుతై.)

పిన్ని: పదైంది... ఇంక పడుకో బాబూ!

శేఖర్: ఇంతేనా! ఇంకా యే రెండో మూడో క్షణంటుం దనుకొంటున్నా. సూర్యాస మానంతోనా అర్ధరాత్రి ప్రారంభమౌతోంది. ఇ ప్పుడే నిద్ర పొమ్మంటున్నావేం పిన్నీ!

పిన్ని: గత రాత్రి కబుర్లతో యెంత సేపు మేలుకొన్నావో తెలుసా! ఈ పూటైనా కాస్త నిద్ర పోరా నాయనా!

శేఖర్: లత నిద్ర పోతోందా?

పిన్ని: అయ్యో! దానికి నిద్ర పడుతోందట్రా. నీకు పరిచర్యలే చేస్తుందా నిద్దరే పోతుందా? నీకు జావ కాచివ్వడంతోనే సరి పోతోంది.

శేఖర్: దానికి వంట కూడా చేతనౌనా పిన్నీ!

పిన్ని: చేత కాకేం! బాగానే చేస్తుంది. దానికి క్షణం తీరిక లేదు.

శేఖర్: (నవ్వుతూ) దానికి కుంపటి వెలిగించటమే చేత కాదనుకున్నా. అది వంటెప్పుడు నేర్చుకుంది?

పిన్ని: ఆడ పిల్ల కనా పెద్ద మంత్రమా. వంట నేర్చుకోటానికి బడి కెళ్ళాలా, పుస్తకాలు చదవాలా. అవసరమైనప్పుడు వా ళ్ళంతట వాళ్ళే చేస్తారు.

శేఖర్: నిన్నటి జావ ఎంత కమ్మగా ఉందను కొన్నావ్? అది నువ్వే కాచా వనుకొన్నా.

పిన్ని: లేదు నాయనా! అదే కాచింది. నన్నసలు అటుపుల్ల ఇటు పెట్ట నిస్తుందా! అంతా అదే సర్దుకొస్తోంది. సరిగ్గా దాన్ని గదిలోకి రానివ్వటం లేదుగాని— రానిస్తే ఇక చెప్పేదేముంది! నిజంగా అది నీ దగ్గరకు రావాలనే ప్రయత్నిస్తోంది.

శేఖర్: మరి రానివ్వక పోయావ్?

పిన్ని: నీ వన్నట్టు దానికి హృదయ దౌర్బల్యం యెక్కువరా నాయనా! అదే పనిగా నీ దగ్గరకు రానివ్వడం మంచిది గాదని డాక్టరు కూడా చెప్పేడు.

శేఖర్: దాన్ని నా దగ్గరకు రాకుండా ఎలా ఆపగలు తున్నావు పిన్నీ...

పిన్ని: పిచ్చి పిల్ల! అది నా మాట వచ్చినట్టు వింటుంది. కాని యెప్పటి కప్పుడు దానికి నీ సంగతి చెబుతూనే ఉన్నా.

శేఖర్: చూడు పిన్నీ! నల్లటి ఆకాశం— కాటుక కప్పులో కన్నీటి బిందువులు ప్రకాశించినట్లు... ఆ చిన్ని చిన్న నక్షత్రాలు ఎలా ప్రకాశిస్తున్నాయో పిన్నీ! నా చావు దగ్గర కొస్తోంది. ఈ చీకటో హాయిగా కన్నుమూస్తాను. (నిట్టూర్చి) లత ఇంకా మేల్కొని ఉంటే ఒక్కసారి... చివరి సారి... నా దగ్గరకు తీసుకు రావూ?

పిన్ని: యేమిటా మాటలు శేఖర్! ఎందుకూ మర్చా పడతావ్! తీసుకొస్తా నాగు...

శేఖర్: నాదగ్గర అట్టే సేపు ఉండక్కర్లా! ఐదు నిమిషాలు మాట్లాడితే చాలు... నా మనస్సు శాంతిస్తుంది. ముఖ్యమైన విషయం దాంతో చెప్పాలి కూడా!

* * *

పిన్ని: ఎక్కడికే ఈ ప్రయాణం?

లత: ఊరెడుతుంటే యెక్కడికని అడగవద్దని యెన్నిసార్లు చెప్పాలి. మా వాళ్ళింటికి వెడుతున్నా! ఐనా యెక్కడి కెడితే నీ కెందుకు?

పిన్ని: ఇప్పుడు నిన్నెవళ్ళు తీసుకెడుతున్నారు?

లత: ఏం? యెవళ్ళయినా తీసుకెడితేనేనా—నే వెళ్ళకూడదా? నా కేం భయం లేదు... ఒక్కదాన్నీ వెళ్ళగలను. నా తమ్ముడొచ్చాడు. బండికోసం వెళ్ళాడు.

పిన్ని: సిగ్గు లేక పోతే సరి! తమ్ము డొచ్చాట్ట... ఈ అక్కయ్య బయల్దేరింది. తగుదునమ్మా అంటూ బండి వస్తే వెడుతుందిగాని— ఇవ్వాళ కాగు రేపు వెళ్ళ వచ్చు.

లత: ఇప్పుడు వెడితే యేం కొంపలు మునిగి పోవు. (పెట్టె విసురుగా మూత వేసిన శబ్దం.)

పిన్ని: శేఖర్ నీతో మాట్లాడా లనుకొంటున్నాడు.

లత: ఐతే యేం మాట్లాడే వెడుతాను.

పిన్ని: కాని నువ్వు వెడుతున్న ట్లతనికి తెలియ కూడదు.

లత: కాని నే నాట్టే సే పుండను.

పిన్ని: లతా! నీ కాళ్ళు పట్టుకుంటా. ఈ ఒక్క సారి నా మాట వినమ్మా. కొంచం సేపు నీ మనస్సును ప్రశాంతంగా ఉంచుకొని వాడి దగ్గర కూర్చో నీ తొందర పాటు వాడికి తెలియ నివ్వకు.

లత: రైలు నా కోసం ఆగదు గదా! ఇంకా పది నిమిషాలు టైముంది. ఈ కాసేపు అతని దగ్గర కూర్చో గలను.

పిన్ని: వద్దు! అలా వద్దు! చెప్పుల్లో కాళ్ళు పెట్టుకున్నట్టుగా వాడి దగ్గరకు వెళ్ళనే వద్దు.

లత: ఐతే మరీ మంచిది.

పిన్ని: ఆసి మూర్ఖురాలా! నువ్వు ఇన్నాళ్ళుగా వాణ్ణి బాధించావ్. ఏదో సాంప్రదాయం గల కుటుంబంలో పుట్టేవని... చదువుకొన్న దానివని మర్యాదస్తురాలివని కోరికోరి వాడి మెడ కంట కట్టేను. ఇప్పుడు వాణ్ణి రాసి రంపాన పెట్టి సుఖం లేకుండా చేస్తున్నావు. ఛు! ఎందుకు? చదవగానే సరటే... తగల పెట్టనా సంస్కారం లేక పోతే!

లత: ఇదిగో నన్నంటే అన్నావుగాని మా వాళ్ళ నంటే ఊరుకోను.

పిన్ని: మీ వాళ్ళు... ఛీ! పుట్టింటి పరువు ప్రతిష్ఠలు బూడిదలో కలపకు. నా ఉంకా ఈ పసిపిల్లి లోకంనించి సెలవు తీసుకో బోతున్నాడు. కాని నా మాట గుర్తుంచుకో! ఈ రోజును నీ చివరి రోజు వరకు గుర్తుంచుకో! మరచిపో లేవు. పైన ఆ పరమాత్ముడే ఉన్నాడు. ఇవ్వాళ కాక పోయినా రే పైనా నీ మాట వినక పోయానే అని కుళ్ళి కుళ్ళి చస్తావు.

లత: ఇన్నవసరంగా వదితే బాగుండదు. యేదో పెద్ద దాని వని చూస్తుంటే పెచ్చుపెరిగిపోతోంది.

పిన్ని: అరి పిచ్చి వెధవా! యెందుకింకా బ్రతక గోరుతావురా! దీని మీద నీ కింకా మక్కువెందుకురా! ఈ పాపానికింకా పరిహారం లేదు.

లత: మ వ్వట్టాగె గొణుక్కుంటూ కూర్చో...నే వెడుతున్నా.

(బట్టా బండి చప్పుడు)

* * *

శేఖర్: ఇప్పుడు లత వస్తే దాంతో నేను ముఖా ముఖీ మాట్లాడగలనా! మా ప్రేమ వీణాతంత్రులు అపస్వరం, విరుద్ధంగా పలుకుతున్నై. స్నేహితులతో లత యిష్టా గోష్ఠి చేస్తుంటే నేను ఓర్వలేను. నేను కూడా అంత సరదాగా ఉండలేక పోతున్నందుకు నన్ను నేను నిందించుకుంటా. ఎన్ని సంధ్యా సమయాలు లతతో మాట్లాడాలని ప్రయత్నించాను. ఎన్ని సంభాషణా సూత్రాలు పట్టుకొన్నాను. అన్నీ కొరగానివిగా తోచాయి. ప్రేమమూర్తి సంధ్యా సుందరి నా ఒంటరి తనాన్ని చూచి అలసించు కొనేది ప్రమోదైన జీవితం ఇక చిగిరించదు.

(మనిషి వస్తున్న చప్పుడు)

శేఖర్: వస్తోందా పిన్నీ! లత వస్తోందా?

పిన్ని: (నవ్వుతూ) పిచ్చి పిల్ల! ఏం చేసిందో తెలుసా?

శేఖర్: లత రావడం లేదా! ను వ్వింత సేపూ యేం చేస్తున్నావ్?

పిన్ని: పాపం, నే వెళ్ళే సరికల్లా లత యేడుస్తూ కూర్చుంది. నీ జావకోసం పాలు కాస్తుంటే పరధ్యానంలో ఉండటం వల్ల అవి కాసీనీ మరిగి పోయినై. నే వెళ్ళే సరికల్లా అది యేడుస్తూ కూర్చుంది. పోన్లేవే! ఈ భాగ్యాని కేడవాలా అంటే ఊరుకుందా! తల్చుకు తల్చుకు మరీ యేడుస్తోంది. "నీకు జావ కాచేటపుడు పరధ్యానంగా యెందు కుండాలి? శ్రద్ధ లేకపోబట్టే కదా ఇంత పని జరిగింది" అని అంటారేమో నని భయంతో వెక్కి వెక్కి ఏడుస్తోంటే దాన్ని బుజ్జగించి నిద్రపుచ్చే సరికి తల ప్రాణం తోకకు వచ్చింది. అది కాస్త నిద్ర పోతోంది గదా అని తీసుకురాలా! పోన్లే కుర్ర సన్నాసి పడుకోనీ...

శేఖర్: పాపం నా కోసం యెంత శ్రమ పడు తోంది. అది రాక పోయినా ఆ మరిగిన పాలు సంతోష రసంలా మారి నా హృదయాన్ని నింపినై. కాని పిన్నీ!

పిన్ని: ఏం నాయనా!

శేఖర్: నాకు అవసాన కాలం వచ్చినా యేమీ సంపాదించలేదే అని తిట్టుకొంటావా?

పిన్ని: పిచ్చి తండ్రీ! జీవితమే ఆనందమని— మృత్యువు మంచిది కాదనీ నే ననను.

శేఖర్: నాకూ జీవితం కంటే మృత్యువే మాధుర్యంగా ఉంటుంది. ఈ రాత్రివేళ ... ఆకాశంలో చీకటి తెర మీద... లత రూపాన్ని చూస్తున్నా ఆమె యౌవనం దివ్యన్నుంది. తారకలు శుభాకాంక్ష లతో దానిమీద పుష్పాలు రాలుస్తున్నై. చీకటితెరల్లో నుండి వరుని ముఖము మరోసారి... తొలి సారి గా చూస్తున్నట్టుంది. లత కాటుక కళ్ళ చూపులతో



కొంటే చీకటి ముసురుకొంటోంది. యీ నిశా దేవి. ఈ ఇంటి వధూటి —లత— నా చిన్ని లత విశ్వమోహన రూపం దాలుస్తోంది. జీవన్మృత్యువులు యేకమై ఒక ప్రవాహంగా ప్రవహిస్తున్న చోట ఉంది ఆమె ఆసనం. ఆ లతా నివహంలో అలంకరించబడిన వేదికపై ఉన్నది.

పిన్ని: మాట్లాడకు బాబూ! అలసిపోతావ్.

శేఖర్: నేను బాధ పడుతున్నాను పిన్నీ! కాని నీ ఊహ తప్పు. నా బాధ దానంతట అదే క్రమేపీ తగ్గిపోతుంది. బరువుతో నిండిన నావను—యెంత దూరం లాగినా మధ్యలో తాడు తెగిపోయింది. ఇప్పుడు అది నా బాధల బరువును మోసుకు పోతోంది. లతగో అది ఇంకా నాకు బాగాకనబడుతోంది. అయినా అది నాది అని యెక్కువ కాలం చెప్పుకో లేను. పిన్నీ! ఈ గివరి రెండు రోజుల్లోనైనా లతను చూడగలనా!

పిన్ని: లక్షణం మాట్లాలా! మరో తలగడ ఇవ్వనా!

శేఖర్: పిన్నీ! లత కూడా బాధల భారంతో మునిగిపోయిన పడవ లాగా వేయుదు గదా!

పిన్ని: గొంతు తడారి పోతున్నట్టుంది —కాస్త పళ్ళ రసం త్రాగు బాబూ!

శేఖర్: నా పెళ్ళి నిన్ననే వ్రాశాను. నీకు చూపెట్టనా?

పిన్ని: వద్దులే శేఖర్.

శేఖర్: అమ్మ చచ్చిపోయేసరికి 'నా' అన జగిరవ నాకేం లేదు.

పిన్ని: చాదా... యేదో యిూ కొంచెం ఆస్తి యీ యిల్లేగా నావి... మిగిలిన వన్నీ నువ్వు సంపాదించినవేగా!

శేఖర్: కాని... యీ యిల్లు.

పిన్ని: ఊరుకో బాబూ! నా యిల్లు యెలా ఉంటుందో ఇప్పు డూహించలేను.

శేఖర్: పిన్నీ! నువ్వు నిజంగా లతను ప్రేమిస్తున్నావా?

పిన్ని: నిజంగానే ప్రేమిస్తున్నా... నువ్వు పడుకో బాబూ! ఎలాగైనా నిద్ర పటించుకో.

శేఖర్: నా ఆస్తి నంతా లత కిచ్చినా దాన్ని అనుభవించవలసిన దానివి నువ్వు, అది నీకు ఏ దేయురాలు.

పిన్ని: దాన్ని గురించి ఇప్పుడెందుకు ఊరుకోరా!

శేఖర్: నా కున్నదంతా నీకు ఋణపడి ఉన్నాను. నా నీవు నామా చూచిన తక్షణం...

పిన్ని: నీ ఉద్దేశ మేమిటి శేఖర్. నీ ఆస్తినంతా లత కిచ్చావని నివారిస్తాననుకొంటున్నావా.

శేఖర్: కాని నీ కుర్చాడా ఉంది.

పిన్ని: ఇటు చూడు... నువ్వు నన్ను డబ్బుతో తృప్తి పరుద్దామను కొంటున్నావు అంతేనా! నువ్వు ఇవ్వవలసిందేదో యేనాడో ఇచ్చేశావు. ఒంటిగా అంధకార బంధురంగా వున్న యీ యింటిని నా శేఖరుడు జ్యోత్స్నా పూరితం చేశాడు. నీ సంపాదనంతా లతకే యివ్వు అవన్నీ నాకు మోయలేని బరువులు.

శేఖర్: జీవిత సుఖానుభూతుల మీద నీకు అభిరుచి, ఆశ నశించిన సంగతి నాకు తెలుసు. కాని లత చిన్న పిల్ల గనక—

పిన్ని: నీ ఆస్తిని దానికి వదలదలచుకుంటే కాదనను— కాని విలాసముడు

శేఖర్: దా నంతట అది అనుభవిసే యేం ప్రమాదం?

పిన్ని: దాని గొంతు ఎండి పోతుంది. అది దుమారమై దాన్నే పూడ్చి పెడుతుంది.

శేఖర్: ఉన్న మాట చెప్పేవు పిన్నీ! యేళ్ళ తరబడి మనం చూస్తూనే ఉన్నాం. విలాసాలకు చేసిన ప్రయత్నాలన్నీ వృథా అని తెలుసుకొన్నాం. నిజంగా మంచి దాన్ని మనం చూసి కూడా చచ్చేటపుడు వెనుక వాళ్ళ కోసం వదలి పెట్టటం లేదు.

పిన్ని: నువ్వు దానికిచ్చేది విలువలేదని కాదు— నువ్విచ్చేదాని విలువ అది తెలుసుకో లేదు.

శేఖర్: పిన్నీ! దాహమౌతోంది... కొంచెం పళ్ళ రసం యివ్వు త్రాగి ......చాలు పిన్నీ.

పిన్ని: ఇంక పడుకో బాబూ!

శేఖర్: పిన్నీ! నిన్న లత నా గదిలోకి వచ్చిందా?

పిన్ని: అది వచ్చింది గాని, అప్పుడు నువ్వు నిద్ర పోతున్నావు. నీ తల దగ్గర కూర్చొని చాలా సేపు విసిరింది కూడాను.

శేఖర్: విచిత్రంగావుంది పిన్నీ! నే నదే సమయానికి కల కంటున్నా. ఆ కల నీకు చెప్పనా! అసలు కలలు నిజమౌతాయి.! "లత నా గదిలోకి రావాలని ప్రయత్నిస్తోంది. గది తలుపు ఓరగా వేసి వుంది. లత తలుపు తీయ బోయింది. కొంచెం తోసింది కూడాను. కాని తలుపు తెరచుకొని రాలేక పోయింది. కాని పిన్నీ నువ్వు పొరపాటు చేశావ్. నేను చచ్చి పోయిన తర్వాత దాన్ని చూడ నివ్వాల్సింది. లేక పోతే నా మరణానికి తీరని విఘాత మౌతుంది.


పిన్ని: పాదాలు చలిగాల తగులుతోంది, యిూ శాలువ కప్పనీ...

శేఖర్: వద్దు పిన్నీ!

పిన్ని: నీ కింకా తెలియదేమో! ఈ శాలువ లత నీ కోసం నిద్రాహారాలు మాని రాత్రింబవళ్ళు కూర్చొని అల్లింది. కప్పుకో బాబూ!

శేఖర్: దీనిలో సూర్ధనం ఉన్నది గదు—పిచ్చి లతది— రాత్రింబగళ్ళు కూర్చొని దాని తీయని తలపులకు యిందులో పురిపెట్టి అల్లింది. పిన్నీ! లతను మట్టు పని కూడా చేతనౌనా!

(మిగతా 60 వ పేజీలో)



(20 వ పేజీ తరువాయి)

పిన్ని: అల్లికలు నేర్చుకోటానికి ఆడపిల్ల కాస్తే కాలం పట్టదు. ఐనా దీంట్లో ఇంకా తప్పులున్నయ్.

శేఖర్: ఉంటే ఉన్నయ్ లే! దీన్ని కళా ప్రదర్శనకు పంపటంలేదుగా! అసలు తప్పులున్నందుకే ఇది నా కాళ్ళను కప్పుతోంది క్షమాపణ కోరుతూన్నయ్. (దగ్గు తెర)

పిన్నీ! డాక్టరు క్రింద గదిలో ఉన్నాడా.

పిన్ని: ఔను బాబూ! నా టి రాత్రికి ఇక్కడే ఉంటారు.

శేఖర్: ఉంటే ఉన్నాడు గాని నాకు నిద్ర మందివ్వద్దని చెప్పు. ఆ మందు విశ్రాంతి నివ్వక పోగా నా బాధను మరింత యెక్కువ చేస్తూంది. మామూలు గానే నన్ను మేలుకొని ఉండనివ్వండి. పిన్ని!నీకు గుర్తు న్నదా! నా వివాహం వైశాఖ పూర్ణిమ నాడే జరిగింది. రేపు వైశాఖ పూర్ణిమ. తారకలు తమ ప్రతిభను సమగ్రంగా ప్రకాశింప జేసుకొంటై. బహుశా! యీ సంగతి దానికి తెలియ దేమో! ఒకసారి పిలు స్తావా దానికి చెబుతాను...... మాట్లాడవేం పిన్ని! డాక్టరు రానివ్వ ద్దన్నాడా! కాని నేను నిజం చెబుతున్నా నాలుగు నిమిషాల పాటు లతతో మాట్లాడితే యింకా నా కే కోరికా లేదు.

పిన్ని: (ఏడ్పు)

శేఖర్: ఏడుస్తున్నావా పిన్ని... నాకేం ఫరవా లేదు. ఏడవకు పిన్ని. నా హృదయం నేడు సంతో షంతో ఉప్పొంగి పోతోంది. నువ్వలా ఏడుస్తుంటే చూడలేను. నిశ్చింతగా— నిర్భయంగా ఉండు పిన్ని. ఈ ఒక్క రాత్రికి యెందు కింత బాధ పడుతున్నావో తెలియడం లేదు. ఏడవకు పిన్ని.

పిన్ని: బాబూ నా కన్నీటి ధారలన్నీ ఏనాడో ఆవిరై పోయినై అనుకున్నా... కాని కారినన్ని కన్నీళ్ళు మిగిలిపోయినై. అట్టేకాలం వాటిని నేను భరించలేను.

శేఖర్: లతను పిలు పిన్ని రేపటి మా వివాహపు దినం. రేపు...

పిన్ని: ఊరుకో బాబూ దానికి చెబుతా వెళ్ళా వెళ్ళి పిలుచుకొస్తాను. తలుపుదగ్గర అంజిగా డున్నాడు నీ కే మైనా కావల్సివస్తే వాణ్ణి పిలు.

(కొద్ది విరామం)

(మనిషి వస్తున్న అలికిడి)

శేఖర్: లతా!

అంజి: కాదు బాబూ! నేను ... అంజిగాణ్ణి పిల్చారా!

శేఖర్: మీ అమ్మగార్ని రమ్మని పిల్చారా

అంజి: ఎవర్ని బాబూ!

శేఖర్: (విసుగ్గా) మీ తారసానిర్నా

అంజి: ఆ అమ్మా రింకా తిరిగి రాలేదు బాబూ?

శేఖర్: "తిరిగి రావటం!" ఎక్కడినుండిరా?

అంజి: అదేమిటి బాబూ అట్లా అడుగుతారు. అమ్మగారు కన్నారింటి కెళ్ళి మూడు రోజులైంది బాబూ!

శేఖర్: ఆ ఆవేశంతో పిన్ని! పిన్ని!! (దగ్గు తెర)

అంజి: (అదుర్దాగా) అమ్మగారూ అమ్మగారూ! బాబుగారు గిలగిలా కొట్టుకుంటున్నారండి!

పిన్ని (భయసూచకంగా) ఆ...! బాబూ! శేఖర్... ఏం నాయనా!

శేఖర్: (చాల ఆయాసంతో) పిన్ని! నాన్న రాత్రి నా కలను గురించి చెప్ప లేదా! ఆ కల కల్ల గాదు... ఇప్పుడు నాకు అర్థమైంది. అది నా తుది ఘడియ వరకూ బయటే నిలబడుతుంది.

పిన్ని: (జారిపోయిన ధైర్యంతో) ఔను బాబూ! నీ కోసం నిర్మించుకొన్న గాలిమేడ (గాద్గదికంగా) కూలి పోయింది.

శేఖర్: పిన్ని! నీ నిర్మల ప్రేమ నా తుది శ్వాస వరకు ఉంటుంది. పునర్జన్మలో నువ్వు నా కుమా ర్తెగా పుట్టు. అప్పుడు నా ప్రేమతో నీ ఋణం తీర్చుకొంటాను.

పిన్ని: మళ్ళా యీ ఆడ జన్మే యెత్తాలా నాయనా!

శేఖర్: ఔను! నీ చిన్ననాటి సౌందర్యంతో బాలిక గానే పుట్టాలి. అప్పుడు ని న్నెంతగా అలంకరిస్తానో తెలుసా. పిన్ని! నేను నా జీవితంలో నేర్చుకొన్న పాఠాలను ఆచరించడానికి వ్యవధి లేదు. వచ్చే జన్మ వరకు గుర్తుంచుకొని అప్పుడు ఆచరిస్తా! నిజంగా మానవుడు చేయగలిగిం దేమిటో చేసి చూపిస్తా. (దగ్గు తెర — ఆయాసం)

పిన్ని: ఊరుకో బాబూ! అనవసరంగా ఆయాస పడకు.

శేఖర్: నా సుఖం కోసం నే నెన్నడూ నిరంకు శత్వాన్ని ప్రదర్శించలేదు. అబద్ధాలు నన్ను తృప్తి పరచలేవు పిన్ని. సత్యం యెప్పటికైనా నన్ను కనికరిస్తుంది. (దగ్గు ఆయాసం) ఎవరది? పిన్ని అక్క డెవరో చూడు.

పిన్ని: ఎవరూ లేదు పడుకో నాయనా!

శేఖర్: కాని అది నాకు స్పష్టంగా......

పిన్ని: మెదలకుండా పడుకో డాక్టరుగారు వస్తు న్నారు.

(బూట్ల చప్పుడు.)

డాక్టరు: ఈ పూ టెలా వుంది పిన్నిగారూ!

పిన్ని: ఏం చెప్ప మంటారు తాగు తున్న మందు, లేమై పోతున్నాయో... రాను రాను సంధి కూడా పడుతోంది.

డాక్టరు: మీ రెక్కువగా వీరిని మాట్లాడించ కూడదు. ఈ పూట నిద్ర పట్టడానికి మందిస్తాను. మీరు వెళ్ళి పడుకోండి.... నా కాంపౌండర్ని ఇక్కడ ఉంచుతా.

పిన్ని: అలాగే బాబూ! యేదో కాస్త మంచి మం దివ్వండి.

శేఖర్: వద్దు పిన్ని! నువ్వెళ్ళ వద్దు.

పిన్ని: వెళ్ళన్లే బాబూ! ఇక్కడే ఉంటా... ఆ మూలగా కూర్చుంటాను.

శేఖర్: అలా వల్ల కాదు. నీ చేతిని వదలి పెట్టను. నీ చేతిలో పెరిగాను. ఈ చేతిలోనే కన్ను మూస్తాను. అప్పుడు గాని నా మనస్సు శాంతించదు.

డాక్టర్: సరే ఐతే! మీ రుండండి. కాని శేఖర్ బాబూ! మీ రావిడతో అట్టే మాట్లాడ కూడదు. మందు తీసుకొనే వేళైంది. మందు తాగండి.

శేఖర్: మందు ... మందు పేరుతో మోస గించకు డాక్టర్. మందు తీసుకొనే వేళై పోయింది. ను వ్విక్కడనుండి వెళ్ళిపో.

పిన్ని: శేఖర్...ఏమి టా మాటలు తప్పు కాదూ!

శేఖర్: ఊ...వెళ్ళు...వెళ్ళిపో... (ఆయాసంతో) వెళ్ళాడా పిన్ని! వెధవ మందూ వీడూను... చంపుక తింటున్నాడు.... పనికి మాలిన మందులిచ్చి నా నోరంతా రుచి లేకుండా చేశాడు.

పిన్ని: వెళ్ళాడు బాబూ!

శేఖర్: సగం... పీడ వదిలింది. పిన్ని!... నీ తొడ మీద నా తల ఉంచి పడుకో పెట్టుకోవూ?

పిన్ని...అలాగే నిద్రపో బాబూ!

శేఖర్: వద్దు పిన్ని! నన్ను నిద్ర పొమ్మనకు. యీ కాసేపూ కన్ను మూస్తే శాశ్వతంగా మూసి నట్టే. పిన్ని! యెవరో వస్తున్నారు ... చూడు పిన్ని...

(పాదముల నడక చప్పుడు)

పిన్ని: శేఖర్ యిటు చూడు ... బాబూ (గాద్గ దికంగా) నీ భార్య లత వచ్చింది. ఒక్క సారి కన్ను తెరిచి చూడు రోజూ లత కోసం కలవరిస్తున్నావే... ఒక్కసారి...

(లత ఏడ్పు—చివరివరకు.)

శేఖర్: ముద్ద మాటగా వినరూ...లతొచ్చిందా (నవ్వు) కల! లతా?...వచ్చిందా? తలుపు తెరుచుకో గలిగిందా.

పిన్ని: ఔను శేఖర్. తలుపు తానంతట అదే తెరుచు కొంది.

శేఖర్: వద్దు పిన్ని ... నా కా కౌగిలి వద్దు. ఆ అగాధంలోకి నన్ను వదేయకు.

పిన్ని: ఇది కౌగిలి కాదు ... నీ లత... నీ పాదాల మీద మోకరిల్లింది. ఏడవకు లతా! శేఖర్... ఒక్క సారి నీ లతను దీవించవూ. దాంతో కాసేపు మాట్లా డవూ...బాబూ!

లత: ఏమండీ! నన్ను క్షమించరూ!

శేఖర్: పి...న్ని...లత...ఇప్పుడే...మేల్కొంది... కాని... నేను... నిద్ర.

పిన్ని: బాబూ శేఖర్! ఒక్కసారి యిటు చూడవూ?

లత: ఏమండీ!...అత్తయ్యా...(ఏడ్పు బిగ్గరగా.)

పిన్ని: నీ లత క్షమాపణ కోరుతోంది. ఏది ఒక్క సారి... ఇటు చూడు...! బాబూ! బా...బూ...! (బిగ్గరగా)

"హృదయమా" అనే పాట సంగీతం విచారంగా (దూరాన.)

[ఆంగ్ల కథానిక ఆధారం]